మరు జన్మ గలదేని మహిత విజ్ఞాన ధీ
సహితమౌ మానవ జన్మ నిమ్ము
నర జన్మ గలదేని పరిపూత భా
రత భూమి హైందవుడనై పుట్టనిమ్ము
పుట్టుటే గలదేని పుణ్యాంధ్ర భూస్థలిన్
తెలుగు బిడ్డ తనమ్ము గలుగనిమ్ము
కలుగుటే గలదేని కమ్ర రసోత్కట
కవితా సుధా ధార గ్రాలనిమ్ము

అందుకీ జన్మ మంతయు నమలిన
ప్రఫుల్ల సుందర మందార పుష్ప వితతి
పూజ సల్పుదునమ్మ సంపూజ్యమాన
భవ్య పాద పంకేజ గీర్వాణి వాణి

ప్రథిత మనోజ్ఞ శబ్ద రసవత్ కవితా రమణీయ లాస్య తత్
తధిమిత దింధిమిద్ధిమిత తా నల మప్రతి రావ రంగమై
పొదలగ ధారుణీ ధవ సమూహ సభాంతర కేళి మైత్రిలం
గ ధరణి కీర్తి నిల్పితివి కావ్య సుధామయి ఆంధ్ర శారదా

— కణ్వశ్రీ

Thanks to Sri Pamidighantam Sudhakar for mailing these poems.